మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

### ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి కర్రే పోచయ్య

**మెదక్, నవంబర్ 27, ప్రభాతవార్త:** ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పాఠశాలలోని విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి కర్రే పోచయ్య డిమాండ్ చేశారు. ఆది వారం చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ పేరుతో అధికారులు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు చేపడుతాం అనడం ఎంటని ప్రశ్నించారు. ఏకోపాధ్యగా పాఠశాలలో మధ్యాహ్న భోజన విధులు నిర్వహించుకుంటూ, వివిధ రకాల రిపోర్టులు తయారు చేసుకుంటూ, ప్రతి తరగతి పీరియడ్ ప్లాన్ రాసుకుంటూ, పని భారం పెరుగుతుందని అన్నారు. స్కావెంజర్ లేదా పాఠశాలలో విద్యార్థులు నానా పాట్లు పడుతుంటే జిల్లా అధికారులు తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను మనోవేదనకు గురి చేస్తున్నారని అన్నారు. తనిఖీలను ఉప సంహరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా కార్యదర్శి జహిరొద్దిన్, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 18వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్, సబ్ జూనియర్ మీట్

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 27 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో ఈ నెల 29న మంగళవారం ఉదయం 9.00 గంటలకు 18వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్, సబ్ జూనియర్ మీట్-2022 మెదక్ జిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయని మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. వెంకటరమణ, ఎ. మధుసూదన్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మూడు విభాగాల్లో త్రోజంప్, రన్స్‌లో అండర్-8, 10, 12, 14, 16 బాల బాలికలకు ఎంపికలు జరుతాయన్నారు. కావున క్రీడాకారులు తప్పనిసరిగా తమ వెంట వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9963005540 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## జిల్లాలో 90 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేశాం

### -అదనపు కలెక్టర్ రమేష్

**మెదక్ అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో నేటి వరకు 90 శాతం ధాన్యం కొనుగోలు చేశామని అదనపు కలెక్టర్ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన మాసంలోగా రైతుల నుండి శర వేగంగా ధాన్యం కొనుగోలు చేసి ఏ-గ్రేడ్ ధాన్యం రూ.2060, సధారణ రకం రూ.2040 మద్దతు ధర చెల్లించామని ఆయన తెలిపారు. మరో వారం, పది రోజుల్లోగా పూర్తి ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో గన్నీ సంచులు, లారీల కొరత వంటి కొన్ని సమస్యలు ఎదురైనా అందరి సహకారంతో వాటిని అధిగమించామన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకనుగుణంగా ధాన్యం కేంద్రాలకు తేవడం, మిల్లు యజమానాలు హమాలీలను ఎక్కువగా పెట్టుకొని దించుకోవడం, కేంద్రం నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల ఇది సాధ్యమైందని అన్నారు. అదేవిధంగా స్థలాభావం ఉన్న శివ్వంపేట, నర్సాపూర్, తూప్రాన్, చేగుంట, వెల్దుర్తి మండలాల ధాన్యాన్ని ఇతర ప్రాంతాలను తరలించడం, మిగితా ధాన్యాన్ని గతంలో మాదిరే గోదాములు, ఇతర ప్రైవేట్ ప్రాంతాలలో నిలువ చేశామని అన్నారు. జిల్లాలో పీఏసీఎస్, ఐకేపీ, మార్కెటింగ్, రైతు ఉత్పత్తి సంఘాల ఆధ్వర్యంలో 410 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 56,658 మంది రైతుల నుండి 571 కోట్ల విలువ గల 2 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో 228 కోట్లు వేశామని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. ఇంతవరకు 90 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేశామని, మిగతా ట్యాబ్ ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని అన్నారు.

## సంగారెడ్డిలో చకుముకి జిల్లా స్థాయి పోటీలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 27, ప్రభాతవార్త:**



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న అదనపుకలెక్టర్ రాజర్షిషా

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ స్థానిక జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించగా మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ఆంగ్ల మీడియం విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ కాశీపూర్ విద్యార్థులు ప్రథమ స్థాయిలో నిలిచారు. ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో జెడ్పిటీసీ దౌల్తాబాద్ విద్యార్థులు గెలుపొందారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో సెయింట్ అంథోనీ హైస్కూల్ విద్యనగర్ సంగారెడ్డి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సమాజంలో ఉన్న మూఢ విశ్వాసాన్ని తగ్గించి శాస్త్రీయ అవగాహన పెంపొందించడానికి జనవిజ్ఞాన వేధిక చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ పట్ల ఆసక్తి కల్పించడానికి చెకుముకి సైన్స్ సంబరాలు ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ చాటాలని అన్నారు. జిల్లా పరిషత్ సిఈఓ ఎల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసులోనే శాస్త్రీయ దృత్పథం ఏర్పరుచుకోవాలని అన్నారు. చెకుముకి పోటీలు నిర్వహిస్తున్న జెవివి నాయకులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు ప్రతాఫ్ కుమార్, ఎండిహెచ్ డాక్టర్ హర్ష, జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్ పాల్, జిల్లా ఉపాధ్యాక్షులు ఎం సోమశేఖర్, చెకుముకి కన్వీనర్ శశిధర్, బాలయ్య, ప్రశాంత్, మహేష్, రఘు, మోహన్, చంద్రమోహన్, సువర్ణ, సాయితేజ, చంద్రమోహన్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ మత్స్యకార సొసైటీల్లో సభ్యత్వం తీసుకోవాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, నవంబర్ 27, ప్రభాతవార్త:**

మత్స్యకారల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్ద ఎత్తన నిధులు కేటాయిస్తున్నారని, ఇందుకు అనుగుణంగా 18 సంవత్సరాలు నిండిన ముదిరాజులు, గంగపుత్రులు, మత్స్యకార సొసైటీల్లో సభ్యత్వం తీసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్, లక్డారం గ్రామాల పరిధిలోని చెరువుల్లో ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్, లక్డారం గ్రామాల పరిధిలోని చెరువుల్లో ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి 5 లక్షల 21 వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకార రంగంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నీలి విప్లవం సృష్టించారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడంతో పాటు, విస్తృత స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని తెలిపారు. మత్స్యకారులు ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ప్రజలందరూ ముఖ్యమంత్రి కెసిఆర్ కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సర్పంచ్‌లు సువర్ణమాణిక్‌రెడ్డి, నీలం మధు, స్థానిక ప్రజాప్రతినిధులు, మత్స్యకార సహకార సంఘం ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

# ఓటు రాజ్యాంగం మనకిచ్చిన హక్కు

### మెదక్ జిల్లా కలెక్టర్ హరీష్

**మెదక్, నవంబర్ 27 ప్రభాతవార్త:**

ఓటు రాజ్యాంగం మనకిచ్చిన హక్కు అని, ఓటర్‌గా నమోదు చేసుకోవడం, ఓటుని సక్రమంగా వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని, కాబట్టి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరీష్ ఆదివారం ఒక ప్రకటనలో యువతకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని, ఏడాదిలో నాలుగు పర్యాయాలు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని అన్నారు. ఫారం-6 ద్వారానే గాక గరుడ యాప్, మొబైల్ ద్వారా, ఆన్ లైన్ పోర్టల్ ద్వారా సులువుగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని, సందేహాలకు 1950 నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం తిరిగి డిసెంబర్ 3, 4 తేదీలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 8 వరకు పేరు నమోదు చేసుకున్న వారికి జనవరి 5, 2023 ప్రకటించే ఓటరు తుది జాబితాలో నమోదవుతుందని అన్నారు. ఈ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమమే గాన బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి అర్హులను గుర్తించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఓటర్‌గా నమోదుకు యువ ఓటర్లు ఉన్నారని, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు, పాఠశాల, కళాశాలల అంబాసిడర్లు కృషి చేసి ఓటరు శాతం పెంచడానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా 17 సంవత్సరాలు నిండిన యువతకు ఇప్పటి నుండే ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రేరణ కలిగించాలన్నారు. అలాగే బీఎల్‌వోలు ప్రతి పోలింగ్ కేంద్రంలో అర్హులైన యువ ఓటర్లను, దివ్యాంగ, ట్రాన్స్‌జెండర్ ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని సూచించారు. బూత్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ఫారం-6 ద్వారా నూతన ఓటర్లను నమోదు, ఫారం-6(బి), ఫారం-7, ఫారం-8 ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి ఆదివారం ర్యాలమడుగులోని 202 పోలింగ్ బూత్‌ను సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి నూతన ఓటరుకు ఫారం-6 అందజేశారు.

# పేద ప్రజలకు అండగా సిఎం కెసిఆర్

### కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

**ములుగు, నవంబరు 27, ప్రభాతవార్త**

అంబేద్కర్ తర్వాత పేద ప్రజలకు అండగా ఎవరన్నా ఉన్నారంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే అని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ములుగు మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ బహిరంపూర్‌లో మాజీ సర్పంచ్ నేచర్ల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం సర్పంచ్ స్వాతి మధురెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి మల్లారెడ్డి, ఎంపి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశమంతా క్రమబద్దీకరణ చేస్తామని, తద్వార ఎవరైనా ఎంతైనా సంపాదించుకుంటూ వారంతటవారే టాక్స్ చెల్లించే నిబందనలు తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని, సంక్షేమం విషయంలో దేశం అంతా కేసీఆర్ ప్రభుత్వాన్ని కొనియాడుతున్నాయన్నారు. మల్లారెడ్డి విద్యాసంస్థల్లో దేశంలో అన్ని రాష్ట్రాల విద్యార్థులు



మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

ఉన్నారని గుర్తు చేశారు. తనపై 500 మంది ఇన్ కంటాక్స్ అధికారులు చేశారని, ముఖ్యమంత్రి కేసీఆర్ తనతో ఉండగా ఎవరికి భయపడనని ధీమావ్యక్తం చేశారు. దేశంలో మార్పుకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ప్రజల సమస్యలను గాలికి వొదిలి మొండి వైఖరితో నిత్యవసర సరుకుల ధరలు పెంచే బిజెపి ప్రభుత్వానికి దేశంలో ఇక రోజులు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, ఎన్పిసి చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు జహంగీర్, యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు. తెరాస సీనియర్ నాయకులు నర్సంపల్లి అర్జున్‌గౌడ్, ఐలేష్‌యాదవ్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, తెరాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇళ్ల నుంచి బాటిళ్లలో తాగునీరు తెచ్చుకున్న విద్యార్థులు

## పాఠశాలల్లో తాగునీటి కొరత...

**ఝరాసంగం, నవంబరు 27, ప్రభాతవార్త:**

విద్యను అందుకునేందుకు పాఠశాలకు వెళుతున్న విద్యార్థులకు తాగునీటి కోసం తహతహ లాడాల్సిన దుస్థితి దాపురించింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని కక్కరవాడ, బిడకన్నె, కృష్ణాపూర్ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో తాగునీటి సమస్య తాండవిస్తోందని విద్యార్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వచ్చే ముందు ఇండ్ల నుంచి బాటిళ్లతో తెచ్చుకున్న తాగునీరు మధ్యాహ్నం వరకు వేడెక్కుతున్నాయని, ఫలితంగా మధ్యాహ్న భోజనం చేశాక వేడినీటితో దాహం తీరడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో తాగునీటి సమస్య ఇలా ఉంటే మరుగుదొడ్లలో పోసేందుకు నీరు లేకపోవడంతో మరుగుదొడ్లు దుర్వాసనను వెదజల్లుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగేందుకు, మరుగుదొడ్లలో పోసేందుకు నీరు లేక అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు పడుతున్న అవస్థలను పరిష్కరించేందుకుపాలకులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## విద్యుదాఘాతానికి గురై రైతు మృతి

**చేర్యాల, నవంబరు 27, ప్రభాతవార్త :** చేర్యాల మండలం నాగపూరి గ్రామానికి చెందిన మజ్జిగ వీరయ్య 52 తన వ్యవసాయ బావి వద్ద ట్రాన్స్ఫార్మర్‌పై వైరు చేస్తున్న క్రమంలో విద్యుత్ శాక్ తగలడంతో బీరయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. విద్యుత్ శాక్‌కు గురై మృతి చెందిన బీరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్యాస్ లీక్.. చికెన్ సెంటర్‌లో మంటలు

**హుస్నాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని ఒక చికెన్ సెంటర్‌లో ఆదివారం రోజున గ్యాస్‌లీకై మంటలు చెలరేగడం కలకలం రేపింది. ఆదివారం సాయంత్రం షాపులో ఎవరు లేని సమయంలో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన షాప్ నిర్వాహకులు ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర ్పడంతో ప్రమాదం తప్పింది.



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

# వనదుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, నవంబరు 27, ప్రభాతవార్త:**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తుల సందడితో అలరారింది. ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి దర్శనానికి ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయానికి మాజీ మంత్రి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా క్ష్మారెడ్డి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలోభాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించడం, కుంకుమార్చన, ఒడిబియ్యం నింపడం లాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**అమ్మవారికి మాజీమంత్రి సునీతాలక్ష్మారెడ్డి పూజలు...**

ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి మాజీ మంత్రి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సునీతాలక్ష్మారెడ్డిని ఇఓ సార శ్రీనివాస్, అర్చకులు ఆలయ రాజగోపురం నుంచి ఆలయం వరకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలో అర్చకులు ఆశీర్వచానలు అంద చేసి తీర్థప్రసాదాలు అందించగా ఇఓ సార శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి బాధ్యులు, ఇఓ, సిబ్బంది తగు చర్యలు తీసుకోగా ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.



వనదుర్గా భవాని మాతకు పూజలు చేస్తున్న అర్చకులు, దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు



మాట్లాడుతున్న ఎన్‌సిఇఆర్‌టి సభ్యులు మురళి మనోహర్

## జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణలో అమలుపర్చాలి

### -విద్యా సదస్సులో ఎన్‌సిఆర్‌టి సభ్యుడు మురళిమనోహర్

**జహీరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:**

జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ప్రజ్ఞాభారతి విద్యా సదస్సులో ఎన్‌సిఇఆర్‌టి సభ్యులు, విద్యా భారతి జాతీయ ఉపాధ్యక్షులు, ఏబివీపి పూర్వ జాతీయ అధ్యక్షులు మురళి మనోహర్ సూచించారు. జహీరాబాద్ ప్రజ్ఞా భారతి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన విద్యా సదస్సులో మురళి మనోహర్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం 2020 భవిష్యత్తులో విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విలువలతో గల విద్యను అందించే విధంగా ఉందని, భారత దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం సైతం విద్యా విదానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి మెదక్ విభాగం అధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి పెంటారెడ్డి, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు మదిరే సిద్దన్న, కార్యదర్శి మారుతిరావు, తపస్ ఉపాధ్యాయ సంఘ: జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి, అడివప్ప, ఏబీవీపి జిల్లా ప్రముఖ్ మాధవరెడ్డి, ఆయా కళాశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు తుక్కప్ప, చంద్రశేఖర్, శ్రీనివాస్, నారేందర్, విజయ్‌కుమార్, తుకారాం, అమర్నాథ్, జనార్ధన్‌రెడ్డి, నాగన్న, శేఖర్ యాదవ్, విజయ్‌కుమార్, యాదయ్య, కృష్ణ కిషన్ పవరన, మారుతి, బాలకృష్ణ, జగన్, ఆనంద్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీవో సాయిరామ్

**నర్సాపూర్, నవంబర్ 27, ప్రభాతవార్త:**



ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సాయిరామ్ తదితరులు

ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించాలని నర్సాపూర్ ఆర్డీఓ సాయిరామ్ పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలో ఓటరు నమోదు ప్రక్రియ, ఎన్‌రోల్‌మెంట్ శిభిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా నర్సాపూర్‌లోని మున్సిఫల్ కార్యాలయం వద్ద, బాలుర ఉన్నత పాఠశాలలో బాలికల పాఠశాలలో ఓటరు నమోదు ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు నర్సాపూర్ ఆర్డీఓ సాయిరామ్ మండల తహశీల్దార్ ఆంజనేయులుతో కలిసి ఈ ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించారు. పట్టణంలోని వార్డుల వారిగా ఈకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో అందరు ఆధార్ కార్డును అనుసందానం చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాలో కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని, తప్పులుంటే సవరణలు చేయాలని, అంతేగాక ఎవరైన ఓటరు మరణించినట్లైతే వారి పేర్లను తొలిగించాలన్నారు. ఓటరు నమోదు పట్ల, ఆధార్‌కార్డు అనుసందానం పట్ల ప్రజలకు అవగాహన కల్పించి నమోదు చేసుకోవాలన్న తదితర విషయాలను తెలియజేశారు. ఈమేరకు ఈ కేంద్రాల్లో ఓటరు నమోదును సక్రమంగా చేయాలని ఆర్డీఓ సాయిరామ్ బిఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ తహ సీల్దార్, ఆంజనేయులు, డిప్యూటీ తహశీల్దార్ సింధూజ, ఆర్ఐ షరీఫ్, కౌన్సిలర్ గోద రాజెందర్, నాయకులు కుమ్మరి నాగేశ్, బిఎల్ఓలు అన్న పూర్ణ, మంజుల, అనురాధా, హైమావతి, ప్రభాకర్, లావణ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర కెమిస్ట్ అసోసియేషన్ ఫైనాన్స్ కమిటీ కో చైర్మన్‌గా శ్రీనివాస్‌గుప్త

**నర్సాపూర్, నవంబర్ 27, ప్రభాతవార్త:**

రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఫైనాన్స్ కమిటీ కో చైర్మన్‌గా నర్సాపూర్ పట్టణానికి చెందిన గరిపల్లి శ్రీనివాస్‌గుప్త ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నర్సాపూర్ పట్టణానికి చెందిన గరిపల్లి శ్రీనివాస్ గుప్త కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ నర్సాపూర్ మండల అధ్యక్షులుగా విధులు నిర్వహించి అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా కోశాధికారిగా నియామకం అయ్యి తన విధులు సక్రమంగా నిర్వర్తించి సమస్యలను పరిష్కరించి సేవలను అందించడం జరిగింది. గరిపల్లి శ్రీనివాస్‌గుప్త ఉమ్మడి మెదక్ జిల్లా కోశాధికారిగా విశేష సేవలు అందించి విధులు నిర్వహిస్తున్న ఆయనకు రాష్ట్ర అసోసియేషన్ ఆదరించి రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఫైనాన్స్ కో చైర్మన్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గరిపల్లి శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ సభ్యులందరి ఆదరణతో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగేందుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్ర కార్యవర్గంలో ఉన్న తనకు అదేవిదంగా అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ రాష్ట్ర కార్యవర్గంలో చోటు లబించినందులకు తనకు ఎంతో సంతోషంగా ఉందని గరిపల్లి శ్రీనివాస్‌గుప్త ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరి కృతజ్ఞతలు తెలిపారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**చిన్నకోడూర్, నవంబరు 27, ప్రభాతవార్త :** పెద్దకోడూర్ ప్రభుత్వ మహిళా పాటిటెక్నిక్ కళాశాలలో 2022-23 విద్యాసంవత్సరాలనికి మెస్ నడుపుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆశాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ ఆదివార ం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు సంబందింత ఈనెల 29లోపు పెద్దకోడూర: ప్రభుత్వ మహిళా కళాశాల కార్యాలయంలో సీల్డ్ కవర్‌లో అందించాలని సూచించారు. మరిన్ని వివరాల కోస ం పెద్దకోడూర్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**శివ్వంపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:** జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును బాధిత కుటుంబానికి ఆదివారం అందజేయడం జరిగింది. స్థానికంగా ఉన్నా షర్ఫోద్దీన్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 40 వేల రూపాయలు మంజూరైన విషయం తెలిసిందే. బాధిత కుటుంబానికి మన్సూర ్ తన నివాసంలో చెక్కును అందజేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని మన్సూర ్ మాట్లాడుతూ గుర్తు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి ఒక్కరికీ పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వడ్ల అశోక్, వంజరి యాదగిరి, హనుమంతు, నాగయ్యగుప్త తదితరులు ఉన్నారు.

## మాయమాటలతో ప్రజలను మోసగిస్తున్న టిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

**వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గడిపల్లి కవిత**


అడ్డగుట్ట ఏసిఎస్ నగర్‌లో నిర్వహించిన సమావేశంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కవిత, సికింద్రాబాద్ కో-ఆర్డినేటర్ శిల్పాచారి తదితరులు

అడ్డగుట్ట, నవంబర్ 27 ప్రభాతవార్త: కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసగిస్తున్న టిఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గడిపల్లి కవిత పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ కె.ఎస్.శిల్పాచారి ఆధ్వర్యంలో ఆదివారం అడ్డగుట్టలోని అజాద్ చంద్రశేఖర్ నగర్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దివంగత మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు వైఎస్ ఆర్ అధినేత్రి షర్మిల ప్రవేశపెట్టిన పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. మహిళలకు పావలావడ్డీ, అత్యవసర వైద్య చికిత్సలకు 108,104 అంబులెన్స్, గుండె అపరేషన్స్, రుణమాఫీ, పోడుభూముల పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలు కావాలంటే తెలంగాణలో షర్మిల ముఖ్య మం త్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి గ్రేటర్ అధ్యక్షురాలు కల ్పనా గాయిత్రి, నాయకులు మోహన్ రెడ్డి, అయూబ్‌ఖాన్, గీతా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కుల, మత, ప్రాంత, లింగ భేదాలను లేని సమాజం రావాలి

**దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ**


పాఠశాలలో మాట్లాడుతున్న గెడ్డం ఝాన్సీ

సైఫాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త: ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమంలో భాగంగా దళిత స్త్రీ శక్తి రెండు రోజులుగా హైదరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలు, మురికివాడల్లో ప్రచారోద్యమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ, రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి, సుమతి, హేమలత, సునీత, కీర్తన తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా గెడ్డం ఝాన్సీ మాట్లాడుతూ రాజ్యాంగం, రాజ్యాంగ హక్కులతోపాటు శాస్త్రీయ దృక్పధంతో పిల్లలు ఎలా చదవాలి కుల, మత, ప్రాంత, లింగ బేదాలు లేని సమాజంగా మార్చాలంటే ఏం చేయాలిపై ఆనేక విషయాలను వివరించడం జరిగింది. లింగ వ్యత్యాసం లేకుండా మన కుటుంబ వ్యవస్థ ఉండాలని పేదరికం పోవాలంటే విద్యార్థుల ఏకైక మార్గం ఆయుధం చదువేనని ఆమె స్పష్టం చేశారు. పేదరికాన్ని, అసమానతలను, వివిధ రకాల జాడ్యాలను పారద్రోలగలమన్నారు. విష సంస్కృతికి దూరంగా ఉండాలని సూచించారు.

## అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే ముఠాగోపాల్**


పార్టీలో చేరిన వారిని సత్కరిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త: అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతోందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ పరిధిలోని అరుంధతినగర్‌బస్తీలో యువకులు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేత ముఠాజైసింహా సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేష్‌కుమార్, నేతలు ముఠానరేష్, ముచ్చకుర్తి ప్రభాకర్, మారిశెట్టి నర్సింగరావు, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, పోతుల శ్రీకాంత్, రవిశంకర్‌గుప్త, గుండు జగదీష్, గడ్డమీది శ్రీనివాస్, ఎస్టీ.ప్రేమ్, పున్న సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, ముఠాశివసింహా, పరుశురామ్, రత్నయ్య, యాసీన్, ఆటో నరేష్, శ్రీను, గణేష్, డప్పు కుమార్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తుడుంలక్ష్మి, తుడుం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### పాతబస్తీలో ఓటరు నమోదుకు

# స్పందన అంతంత మాత్రమే


కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు ఎం.కుమార్,చేతన్ సూరి తదితరులు

చార్మినార్, నవంబరు 27 ప్రభాతవార్త : చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు నమోదు, జాబితాలో పేర్ల పరిశీలన కోసం ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమా నికి ప్రజలు నుంచి అంతంత మాత్రమే స్పందని కనిపించింది. పాతబస్తీలోని పలు పోలింగ్ కేంద్రాలలో మధ్యాహ్నం వరకు సిబ్బంది కనిపించలేదు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో సిబ్బంది ఓటర్ నమోదు చేయటానికి వచ్చిన ప్రజల సందేహాలకు స్పష్టంగా సమాధానాలు చెప్పలేదు. చాలా మంది ప్రజలు నిరాశతో ఇంటికి వెళ్లి పోయారు. పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన చార్మినార్ నియోజకర్గానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు జి.హనుమంతరావు, ఎం.కుమార్ చేతన్ సూరిలు మాట్లాడుతూ పలు పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు కనిపించలేదని, ఓటర్ జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించాలని, ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీ ధర్ యాదవ్, దేవి సింగ్, సునీతతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన కేంద్ర మంత్రి


పాదయాత్ర చేస్తున్న మంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో మాజీ మేయర్ బండ కార్తికచంద్రారెడ్డి

**తార్నాక..** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తార్నాక, మెట్టుగూడ డివిజన్లలో విస్తృతంగా పర్యటించి స్థానిక ప్రజలతో సమస్యపై వినతిపత్రాలను స్వీకరించారు. లాలాపేట్ వినోభానగర్, లక్ష్మినగర్, తార్నాకలో పాదయాత్ర చేస్తూ స్థానికులచే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా పర్యటిస్తూ కాలనీ, బస్తీ అసోషియేషన్లతో మాట్లాడారు. శ్రీపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిదంగా సత్యనగర్‌లో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, వినోభానగర్‌లో ఎంపి నిధుల ద్వార నిర్మాణం చేపడుతున్న కమ్యూనిటీ హాల్ తో పాటు అసంపూర్ణంగా ఉన్న పనులకు నిధులు మంజూరు చేస్తామని హామినిచ్చారు. లాలాపేట్ ఓపెన్ నాలా పక్కన ఉన్న రోడ్డు సమస్యను రైల్వే అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. తార్నాకలో ఇండ్ల మధ్యన ఉన్న విద్యుత్ హైటెన్షన్ వైర్లతో సమస్య ఉందని బిజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, బస్తీవాసులు మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో ఆయన స్పందిస్తూ అందరం కలిసి ఈ సమస్యపై విద్యుత్ కార్యాలయం ముందు దర్నా చేద్దామని అందరు తనతో కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్, బీజేపీ నాయకురాలు బండ కార్తికరెడ్డి, రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, నాయకులు బండపల్లి సతీష్ గౌడ్, మేకల సారంగపాణి, కనట్ల హరి, నాగేశ్వర్‌రెడ్డి, ఉపేందర్ యాదవ్, వీరన్న, సుక్క గణేష్ ముదిరాజ్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, అనిత, రాముఐర్మ, కిరణ్, మల్లేష్, పోచయ్య యాదవ్, సత్యవతి, ఎద్దు సుబ్బారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెపిని పూర్తిస్థాయినుంచి బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

### మేడ్చల్ జిల్లా బిజెపి సెక్రటరీ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్

యూసుఫ్‌గూడ, నవంబర్ 27, ప్రభాతవార్త : బిజేపి పార్టీని పూర్తిస్థాయినుంచి బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషిచేయాలని మేడ్చల్ జిల్లా బిజెపి సెక్రటరీ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ అన్నారు. ఆదివారం గాయత్రినగర్ చౌరస్తానుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్‌ర్యాలిని నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు, వడ్డెపల్లి రాజేశ్వరరావు, నిర్వహించే బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఎన్‌కెఎన్ఆర్ గార్డెన్‌కు ర్యాలీగా డివిజన్ పరిదిలోని గాయత్రినగర్, వివేకానందనగర్, పర్వత్‌నగర్, శివాజి నగర్, మోతీనగర్, పిఆర్‌నగర్ మీదుగా తరలివెళ్ళారు. ఈకార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్, సుదర్శన్, గంగాధర్, బొంతు హరికృష్ణ, శ్రావన్, కృష్ణశర్మ, వెంకటరెడ్డి, ప్రసాద్, కృష్ణారెడ్డి, జిత్తు, నాగెళ్ళ నర్సింహరావు, ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో యాదగిరి గుట్ట ఎఐటియుసి మహాసభలకు..



ఆటోలతో యాదగిరి గుట్టకు బయలుదేరిన డ్రైవర్లు

సైఫాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త: ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర తృతీయ మహాసభలు సందర్బంగా వందలాది మంది ఎఐటియుసి కార్మికులు ఆదివారం హిమాయత్‌నగర్ నుంచి యాదగిరిగుట్టకు భయలు దేరి వెళ్ళారు. అలాగే ఎఐటియుసికి అనుబంధంగా ఉన్న ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 60 ఆటోలు యాదగిరి గుట్టకు బయలుదేరి వెళ్ళాయి. ఈ సందర్బంగా ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.మల్లేష్ మాట్లాడుతూ మూడు రోజులపాటు యాదగిరి గుట్టలో జరిగే ఎఐటియుసి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్ల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, ఆటో డ్రైవర్లపై పోలీసులు, ఆర్టీఏ అధికారులు వేధింపులు అపాలని, ఫైనాన్సర్ల అగడాలను ప్రభుత్వం అరికట్టాలని, డ్రైవర్లకు డబుల్ బెడ్‌రూంలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## మన్‌కీబాత్ కార్యక్రమాన్ని గౌరవించాలి


మన్‌కీబాత్ కార్యక్రమంలో పాల్గొన్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రెడియోలో చెపుతున్న మన్‌కీ బాత్ ప్రసంగాన్ని ప్రజలంతా గౌరవించాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం డివిజన్‌లోని స్ట్రీట్ నెంబరు 14లో జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమం అనంతరం ఆమె మాట్లాడారు. దేశ సంక్షేమం కోసమే ప్రధాని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులుగోలీ మధుసూదన్, నర్సింగ్‌ముదిరాజ్, మహేష్, జైస్వాల్, సుధాకర్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమావేశంలో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు


తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్, ఆర్వీ.బండి

బేగంబజార్, నవంబర్ 27 ప్రభాతవార్త:తెలంగాణ భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళనానికి నాంపల్లి, గోషామహల్, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన టిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌లు, మాజీశాసనసభ్యులు, సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులు పెద్దఎత్తున్న తరలివెళ్లారు. గోషామహల్ నియోజకవర్గం టిఆర్ఎస్ నుంచి ఇన్‌చార్జ్ ప్రేమ్‌సింగ్‌రాథోడ్, నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్, ప్రేమ్‌కుమార్‌దూత్, నందకిషోర్‌వ్యాస్ బిలాల్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఆశీష్‌కుమార్‌యాదవ్, నాంపల్లి నియోజకవర్గంనుంచి ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్, మీసాలక్రాంతి ఆయా నియోజకవర్గాలనుంచి టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## అయ్యప్పస్వాములకు సన్నిధానం ఏర్పాటు


కాశీ విశ్వనాథం ఆలయంలో స్వాములకు అన్నదానం చేస్తున్న అయ్యప్ప స్వాములు

గన్‌ఫౌండ్రి, నవంబర్ 27 ప్రభాతవార్త: నాంపల్లి కట్టెమండి సమీపంలో ఉన్న చారిత్రాత్మకమైన కాశీ విశ్వనాథం ఆలయంలో అయ్యప్పస్వాములు సన్నిధానం ఏర్పాటు చేసుకున్నారు. ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా అయ్యప్పస్వామి మాల ధరించిన గురుస్వాములు రాజుగురుస్వామి, సికెమూర్తి గురుస్వామి, సతీష్‌గౌడ్‌ల పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి మాలధరించిన స్వాములకు అన్నదానం చేస్తున్నారు. ఈఅన్నదానం జనవరి 5వ తేదివరకు కొనసాగుతుందన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి తలసాని


ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 27, ప్రభాతవార్త : ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చూసుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం అమీర్‌పేట్‌లోని ధరంకరం రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన వైద్య శిబిరంలో బిపి చెక్ చేయించుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని అన్నారు. వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, తెరాస అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు సంతోష్‌కుమార్, అశోక్‌యాదవ్, నరసింహ, వనం శ్రీనివాస్, గుడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు : మంత్రి తలసాని**

ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అమీర్‌పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరుగా నమోదు చేయించుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఇప్పటికే ఓటరుగా ఉన్న వారు నివాస ప్రాంతం మారితే దానిని కూడా మార్పులు చేసుకునే అవకాశం ఉన్నదని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కథలు పిల్లల సామర్థ్యాన్ని, విజ్ఞానాన్ని, మానసికానందాన్ని పెంచుతాయి

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**


నానమ్మ చెప్పిన కథలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డా. కె.వి.రమణాచారి, గౌరీశంకర్, మామిడిహరికృష్ణ, కూర చిదంబరం

రవీంద్రభారతి, నవంబరు 27 ప్రభాతవార్త : పిల్లల సామర్థ్యాన్ని, విజ్ఞానాన్ని, మానసిక ఆనందానికి పెంచడానికి కథలు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయని, ప్రముఖ రచయిత కూర చిదంబరం పిల్లల కోసం ఎన్నో పుస్తకాలు వ్రాసారని, అందులో నానమ్మ చెప్పిన కథలు ఒకటన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు ఈ పుస్తకానికి నానమ్మ చెప్పిన కథలని కాకుండా తాతయ్య చెప్పిన కథలు అని పేరు పెడితే రచయిత కూర చిదంబరం ఆ కథల్లో ప్రస్పుటంగా కనిపించేవారని చమత్కరించారు. వృత్తిపరంగా ప్రభుత్వోద్యోగమైనా ప్రవృతిపరంగా సాహితీపరంగా ఉండడం చాలా గొప్పవిషయమని, అద్భుత సమీక్షలు వ్రాస్తారని, జాతీయ దినపత్రిక 'వార్త' ప్రతీ ఆదివారం అనుబంధ పుస్తకంలో ఒక పేజీ అందుకు నిదర్శనమని, ఆయన ప్రతీ రచన సమాజానికి ఏదోక మంచి పరిజ్ఞానమందించే దిశలో సంస్కార లేదా నీతివంతమైన విషయం ఉంటుందని అన్నారు. ఇప్పటికే బాలల కోసం అనేక కథలు వ్రాస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిదంబరంతోపాటు అనేక మంది బాలసాహితీవేత్తలను తప్పక అభినందించాలని రమణాచారి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సామిత్ర పబ్లికేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు జూలూరు గౌరీశంకర్, డా. మామిడి హరికృష్ణ, చొక్కాపు వెంకటరమణ, తండిరాల చక్రవర్తి తదితరులతో కలిసి కూర చిదంబరం రచించిన నానమ్మ చెప్పిన కథలు (బాలల కథలు) పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ జూలూరు గౌరీశంకర్ కల్మషంలేని మనిషే ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటాడని, అలాంటివాళ్లే పిల్లల కథలు వ్రాయగలరి, అందులో కూర చిదంబరం ఒకరని కొనియాడారు. పిల్లల కథలు వ్రాయడమంటే వారి బాల్యంలోకి పరకాయ ప్రవేశం చేయడం లాంటిదని, బాలసాహిత్య కథా రచయితలు పిల్లల మనస్తత్వాలను ఎరిగి వారికి విషయపరిజ్ఞానాన్ని పెంచే ఆరోగ్యవంతమైన కథలు వ్రాయాలని కోరారు. చివరిగా రచయిత కూర చిదంబరంను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.

## కార్మికులకు డిఏ,మెడిక్లయిమ్ పాలసీని రూ.3 నుంచి రూ.10లక్షలకు పెంచాలి

చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త: విఎస్‌టి కార్మికులను నమ్మించి మోసం చేసి ఎన్నికల్లో గెలుపొందడం ఎన్ఎన్.రెడ్డి గ్రూప్‌కు పరిపాటిగా మారిందని, రేపు జరగబోయే ఎన్నికల్లో కార్మికులు ఆ గ్రూప్ సభ్యులను తిరస్కరించడం ఖాయమని ఐఎన్‌టియుసి అధినేత సంజీవరెడ్డి గ్రూప్ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజీవ్‌రెడ్డి గ్రూప్ సభ్యులైన బిజెపి రాజు, నగేశ్, ప్రభాకర్, శ్రీనివాస్‌యాదవ్, హబీబ్, తిరుపతి, ఎల్.డి.పాల్ మాట్లాడారు. ఇప్పటివరకు మూడుసార్లు జరిగిన విఎస్టీ ఎన్నికల్లో అధ్యక్ష పదవిని దక్కించుకోవడం కోసం వి.శ్రీనివాస్‌రెడ్డి కార్మికుల పదవీ విరమణ వయస్సుకు 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచుతామని ప్రకటించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఈ విధంగా కార్మికులను నానా రకాలుగా బూకటపు వాగ్దానాలను గుప్పించి మోసం చేయడం శ్రీనివాస్‌రెడ్డికి అల వాటుగా మారిందని, తిరిగి ఎన్నికల్లు వస్తున్నాయని తిరిగి కార్మికుల వయస్సుకు 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచుతామని తెలపడం కార్మికులను మరోసారి మోసం చేయడమేనని అన్నారు. అదే విధంగా కార్మికులందరికి సమాన డిఏ,మెడిక్లయిమ్ పాలసీని రూ.3లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. 2018-2019 సంవత్సరంలో కోకోకోలా కంపెనీలో ఐఎన్‌టియుసి గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో కార్మికుల వయోపరిమితి వయస్సును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచడం జరిగిందని, ఆ తర్వాత నాయిని నర్సింహారెడ్డి హయాంలో అగ్రిమెంట్ కాలాన్ని మూడు సంవత్సరాల నుంచి మూడున్నర సంవత్సరాలకు తిరిగి మూడున్నర సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు.

## విజేతలకు బహుమతులు పంపిణీ

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 27, ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గంలోని అమీర్‌పేట డివిజన్‌లో తలసాని యువసేన క్రికెట్, కబడ్డి టోర్నమెంట్ తెరాసా యువసేన నిర్వహకులు సచిన్ రాథోడ్ మూడు రోజులపాటు నిర్వహిస్తున్నటువంటి పోటీలో విజేతగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తలసాని సాయికిరణ్‌యాదవ్, మాజీ కార్పోరేటర్ శేషుకుమారి విచ్చేశారు. తలసాని సాయి కిరణ్‌యాదవ్ తన సొంత నిధులతో నిర్వహించిన పోటీకి తన చేతుల మీదుగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ఆదివారం అందజేశారు. ఆదర్శ కాలేజ్ మొదటి బహుమతి 25వేలు గెలుచుకోగా, రన్నర్‌గా సెకెండ్ ప్రైజ్ గెలిచిన వారికి 10వేలు అందజేశారు. మిగతా జట్లకు కిట్టును అందజేశారు. అనంతరం వికలాంగులైన క్రీడాకారుడు బబ్లు రాథోడ్‌కి 5వేల బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ నగర్ ఇన్స్‌పెక్టర్ సైదులు, తెరాస సీనియర్ నాయకులు హన్మంతరావు, జనరల్ సెక్రటరీ సంతోష్ మణికుమార్, అశోక్‌యాదవ్, కూతురు నరసింహ, సచిన్ రాథోడ్, కట్ల బలరాం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు



కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీలో ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్వేత

యూసుఫ్ గూడ, నవంబర్ 27, ప్రభాతవార్త : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతా యని మాక్స్ ఎయిట్ ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ ఆమ్రేష్ రామ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీ లైబ్రరీ పార్కులో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చుట్టుప్రక్కల ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరిక్షలు నిర్వహించుకున్నారు. అన్ని రకాల వైద్య పరిక్షలను నిర్వహించి అవసరమయిన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్వేత, డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ మురళీ, మేనేజర్ సాయి, కళ్యాణ్ నగర్ వంశం త్రీ సంక్షేమ సంఘ అధ్యక్షులు నాగళ్ళ నర్సింహరావు కార్యదర్శి పి ప్రభాకర్ రావు, కళ్యాణ్ శ్రీనువాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవనసారాన్ని కవిత్వీకరించిన 'నాన్న నానీలు'

చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త: మానవ జీవనసారాన్ని భావాన్ని కవిత్వీకరించిన కవి వెన్నెత సత్యం తండ్రిపై రాసిన 'నాన్న నానీలు' గొప్ప కవితా సంపుటి అని ప్రసంగించారు. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డుగ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ డాక్టర్‌ఎన్.గోపి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆవిష్కరణ కార్యక్రమానికి ఆచార్య ఎన్.గోపి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసోస్టెంట్ ప్రొఫెసర్ కవి, విమర్శకులు డాక్టర్ ఎస్.రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్, కవి విమర్శకులు రాపోలు సీతారామ రాజు పాల్గొనగా యువకవి కుడికాల వంశీధర్ పాల్గొనగా తెలంగాణ సాహితి ఉపాధ్యక్షుడు, కవి తంగిరాలచక్రవర్తి పుస్తకాన్ని సమీక్షించగా అనంతోజు మోహనకృష్ణ సమన్వయపరిచారు.

## రామ్‌నగర్‌లో రక్తదాన శిబిరం

చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త: రక్తదానం చేయడం మహాదానం అని వక్తలు పేర్కొన్నారు. రామ్‌నగర్‌లో ఆదివారం జగదాంబ జువెల్లర్స్ ఆవరణలో నిర్వాహకులు అశోక్‌చౌదరీ, నిమారం చౌదరీల ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో పెద్దసంఖ్యలో యువకులు పాల్గొన్నారు. ఇదే రోజు రెండు రాష్ట్రాలలో ఈ శిబిరాలను నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగానే రామ్ నగర్‌లో నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో వివేకానంద బ్లడ్‌బ్యాంక్ ప్రతినిధులు సందీప్, గౌస్ రమేశ్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను స్రద్వినియోగం చేసుకోవాలి


వైద్య శిబిరంలో పాల్గొన్న కాలాపత్తర్ ఇన్స్‌పెక్టర్ బుచ్చయ్య

చార్మినార్, నవంబరు 27 ప్రభాతవార్త : వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్‌సెప్క్టర్ ఎన్.బుచ్చయ్య అన్నారు. ఆరాంఘర్ శ్రీ చంద్ర ఆసుపత్రి సహకారంతో కాలాపత్తర్‌లోని గోల్డెన్ జూబ్లీ హైస్కూల్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. దాదాపు 400 మంది ప్రజలకు డాక్టర్లు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. కార్పొరేటర్ మహ్మద్ సలీం, వైద్యులు డాక్టర్ భరత్ వర్ధన్‌రెడ్డి, సమితారెడ్డి, గోల్డెన్ జూబ్లీ హైస్కూల్ ఆగా హైదర్ రజా, ప్రిన్సిపాల్ అబ్బాస్ రజా, ఇంఛార్జి హుస్సేన్ రజాలు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వారిలో

# జర్నలిస్టులు అగ్రభాగాన నిలిచారు

**రాష్ట్ర ఎక్సైజ్,యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్**

చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వారిలో జర్నలిస్టులు అగ్రభాగాన నిలుస్తారని రాష్ట్ర ఎక్సైజ్,యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జర్నలిస్టులలో 99 శాతం మంది త్యాగాలు చేస్తున్నప్పటికి ఒక శాతం మంది బ్లాక్‌మెయిల్ పాల్పడడం మూలంగా మొత్తం ఆ రంగానికే చెడ్డపేరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యుజెఎఫ్) అనుబంధం) రాష్ట్ర ద్వితీయ మహాసభలు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు పైకి హుందాగా కనిపించినా లోలోపల సమస్యలు ఎన్నో ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువ అని 'ఊపర్ శేర్వానీ-అందర్ పరేషాని' పరిస్థితి జర్నలిస్టులది అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జర్నలిస్టులకు అండగా ఉన్న రాష్ట్రం కేవలం తెలంగాణ ఒక్కటేనని అన్నారు. ఇందులలో భాగంగానే ప్రెస్ అకాడమికి రూ.100కోట్లు, ప్రెస్ అకాడమి నిర్మాణానికి, ప్రత్యేక నిధి కింద రూ.60కోట్లు కేటాయించడం జరిగిందని, కరోనా సమయంలో కూడా ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని అన్నారు. జర్నలిస్టులందరు పీడితవర్గాల పక్షాన నిలిచి వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కేవలం 9వేల అక్రిడేషన్ కార్డులుండగా నేడు 25వేలకు చేరుకుందని అన్నారు. మాజీ ఎంపి వి.హన్మంతరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని, జిల్లాల్లో పనిచేసే జర్నలిస్టులకు 200 గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాత్రికేయులు కె.శ్రీనివాస్, ఎపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షుడు ఎస్.వెంకటరావు, ఐఎఫ్‌డబ్ల్యుఎఫ్ కార్యదర్శి పి.ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య, కార్యదర్శులు శాంతకుమారి, నర్సింగరావు, ఉపాధ్యక్షులు పి.రామ్‌చం దర్, ప్రభాకర్, టి.కృష్ణ, కోశాధికారి ఆర్.వెంకటేశ్వర్లు, జగన్, జి.ఆంజనేయులు, సలీమ, జ్యోతిబసు, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

## మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్

**పెద్దేముల్,నవంబరు 27, ప్రభాతవార్త:** సిఎం కేసిఆర్ ఆశీస్సులతో తాండూరు ప్రాంత అభివృద్ధికి రూ.134.50 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికే దక్కిందని మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, యంపిటీసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్ చారీ, సీనియర్ నాయకులు రుక్మాపూర్ మాజీ సర్పంచ్ రమేష్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని టిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజేపి పార్టీ కొనసాగించిన ఎమ్మెల్యేల బేరసారాలకు తలొగ్గని తాండూరు ముద్దుబిడ్డ పైలెట్ రోహిత్‌రెడ్డి అని అన్నారు. బిజేపి పార్టీలోకి వస్తే 100 కోట్లతో పాటు,ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు కమీషన్‌ను అదనంగా ఇస్తామన్న వాటన్నింటికి తలొగ్గక తాండూరు ప్రాంత అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయమని చాటిచెప్పిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మునుగోడు సభలో లక్షలాది మంది ముందు సిఎం కేసిఆర్ అభినందించడం హర్షనీయమని అన్నారు. సిఎం కేసిఆర్ మనసు దోచి తాండూరు ప్రాంత అభివృద్ధికి రూ. 400 కోట్లు కావాలని విన్నవించిన ఎమ్మెల్యేకు మొదట విడతగా రూ.134.50 కోట్ల నిధులు మంజూరు చేసారని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 50 లక్షలు, తాండూరు పట్టణంలోని ప్రతి వార్డుకు రూ.కోటి రూపాయిలు కేటాయించడం జరిగిందని


మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

అన్నారు. తాండూరు ప్రాంత ముద్దు బిడ్డ పైలెట్ రోహిత్‌రెడ్డికి ప్రజాదీవేనలతో మరోసారి పట్టం కట్టాలని ఆకాంక్షించారు. మరోసారి రోహిత్‌రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మంత్రిగా కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. స్వలాభం కోసం ఆశించకుండా తాండూరు ప్రాంత అభివృద్ధి, ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని ముందుకు సాగుతున్న మహోన్నతమైన నాయకుడు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సి.రంగయ్య, రైతుబందు అధ్యక్షుడు క్రిష్ణ గౌడ్, పెద్దేముల్ టిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, నాయకులు పరియాద ఉపేందర్, నాగులపల్లి, యం. శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బంగ్లా రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ భవన్‌కు నిధుల కేటాయింపు అభినందనీయం

### బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్

**తాండూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** తాండూరులో బీసీ సమీకృత భవనం నిర్మాణానికి నిధులు కేటాయించడం అభినందనీయమని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తాండూరులో బీసీ సమీకృత భవనం ఏర్పాటుకు బీసీ సంఘం ఆద్వర్యంలో ఎంతో కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూరులో బీసీ భవనం ఏర్పాటుకు రూ.2కోట్లు నిధులు కేటాయిండం చాలా సంతోషకరమని అన్నారు. నిధుల కేటాయింపుకు కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి బీసీ సంఘం ఆద్వర్యంలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా వెంటేనే బీసీ భవన నిర్మాణానికి భూమిని కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రాజ్ కుమార్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

### కన్నుల పండువగా స్వామివారి ఊరేగింపు


స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

**తాండూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** అయ్యప్ప స్వామి ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం తాండూరులో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9గంటలకు స్వామి ఊరేగింపు కార్యక్రమం ప్రారంభించారు. స్వామి వారిని రథంలో ఉంచి దేవాలయం నుండి గ్రీన్‌సిటీ, పాత తాండూరు, మర్వాడిబజార్, గాంధీచౌక్, నెహ్రూగంజ్, ఇందిరాచౌక్, బస్టాండ్ మీదుగా అయ్యప్ప దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. దారి పొడువునా అయ్యప్ప భక్తులు భజనలు చేస్తూ ఆడిపాడారు. అయ్యప్ప స్వాములు, చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన స్వామివారి ఊరేగింపు శోభాయమానంగా సాగింది. ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రాత్రి 7గంటలకు ఆలయంలో స్వామివారి 18మెట్ల పూజలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మరోవైపు మద్యాహ్నం పట్టణంలోని భద్రేశ్వర దేవాలయంలో ఉమేష్ భక్తులకు అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, జైపాల్‌రెడ్డి, బస్వరాజ్, నరహరి, శ్రీనివాస్‌గౌడ్, కొంపల్లి రమేష్, మనోహర్, భద్రేశ్వర్, బసిరెడ్డి, నవీన్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు లేని వారందరు దరఖాస్తు చేసుకోవాలి

### చైర్మన్ కొండల్ రెడ్డి


ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించి యువకులకు దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:** అర్హులైన వారందరు ఓటు హక్కు కొరకు పేర్లు నమోదు చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ జడ్పీ పాఠశాలలో ఆదివారం ఓటరు నమోదు కేంద్రాన్ని చైర్మన్ సందర్శించి ఓటరు నమోదు పత్రాలను యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు కల్గిన వారందరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ పరిధిలో 26 ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 280 దరఖాస్తులు ఓటరు నమోదు కొరకు అందాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు బాలరాజ్, వనజ, కవిత, సబిత, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంతోనే ప్రజలకు సమాన హక్కులు


ఘట్‌కేసర్‌లో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ హరివర్ధన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అగ్రగామి అని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి-మేడ్చల్ జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 85వ వారం నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహించారు. హరివర్ధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవంలో రాజ్యాంగ పీఠికపై నాయకులు ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ పరిశోధనలు చేసి రూపొందించిన భారత రాజ్యాం గం 1949 నవంబర్ 26 నుంచి అమలులోకి వచ్చిందని హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ప్రజలకు సమానత్వం, లౌకికత్వం, కులమతాలకు అతీతంగా జీవించాలని రాజ్యాంగఫలాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలని అంబేద్కర్ ఆకాంక్షించారని తెలిపారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అంజనేయులు, ముత్యాలుయాదవ్ పాల్గొన్నారు.

**డిజర్జెంట్‌లుగా నిలిచిన ఏరియల్ మ్యాటిక్ పౌండర్ అండ్ లిక్విడ్**

తమ తాజా ప్రచారంలో భాగంగా ఏరియల్ వర్సెస్ 100 సైయిన్స్ ఛాలెంజ్‌ను ముందుకు తీసుకువెళ్లేందుకు సెలబ్రిటీ చెఫ్ సంస్థ బ్రాండ్ అంబాసిడర్ సంజీవ్‌కపూర్‌తో డిటర్జెంట్ బ్రాండ్ చేతులు కలిపింది. ప్రపంచంలో నెంబర్ 1బ్రాండ్‌గా వాషింగ్ మెషన్ తయారీదారులు సూచించే ఏరియల్ ఇప్పుడు 100 కఠినమైన మరకలను ఒక్క ఉతుకులో మెషన్ లోపల తొలగించే శక్తిని తీసుకువస్తుంది. ఈ సందర్భంగా పీఅండ్‌జీ ఇండియా సబ్‌కాంటినెంట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పీఅండ్‌జీ ఇండియా ఫ్యాబ్రిక్ కేర్‌హెడ్ శరత్ వర్మ మాట్లాడుతూ ఏరియల్ వద్ద తాము ఎప్పుడూ కూడా మహోన్నతమైన లాండ్రీ ఆవిష్కరణలను తమ వినియోగదారుల కోసం తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటామన్నారు.


నిరూపయోగంగా ఆర్ఓ వాటర్‌ప్లాంటు

## కేజిబివిలో నిరూపయోగంగా ఆర్ఓ వాటర్‌ప్లాంటు

### విద్యార్థుల అస్వస్థతకు తాగునీరే కారణం !

**పెద్దేముల్, నవంబరు 27,ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల పరిధిలోని మారెపల్లి కేజిబివిలో ఆర్ఓ వాటర్‌ప్లాంటు నిరూపయోగంగా మారింది. ఫలితంగా తాగునీటితోనే 12 మంది విద్యార్థుల అస్వస్థానికి కారణమని వైద్యసిబ్బంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మారెపల్లి కేజిబివిలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు సుమారు 275 మంది విద్యార్థీనీలు విద్యనభ్యసిస్తున్నారు. శుక్రవారం భోజనం చేసిన అనంతరం 12 మంది విద్యార్థులు కడుపునొప్పి, వాంతులతో భాధపడుతు అస్వస్థకు గురయ్యారు. గమనించిన పాఠశాల ప్రిన్సిపాల్ వారిని అసుపత్రికి తరలించారు. వారిలో ఎనిమిది మందికి చికిత్స చేసి వెంటనే పంపించారు. మిగతా నలుగురిని శనివారం డిశ్చార్జి చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ఆర్ఓ వాటర్ ప్లాంటు నిరుపయోగంగా మారడంతో అప్పటి నుంచి కాచి చల్లార్చిన నీటిని విద్యార్థులకు అందజేస్తున్నారు. కొందరు విద్యార్థులు కాచి చల్లార్చిన నీటిని కాకుండా ఇతర నీటిని తాగడంతో పాటు జంక్‌ఫుడ్ తీసుకోవడంతో అస్వస్థకు గురై ఉండవచ్చని వైద్య సిబ్బంది అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. నిరూపయోగంగా మారిన ఆర్ఓ వాటర్‌ప్లాంటును వాడుకలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వ్యక్తిగత స్వార్ధంతో ఆర్‌బిఎల్‌పై ఆరోపణలు తగదు

### -మహిపాల్ యాదవ్


మాట్లాడుతున్న ఉప సర్పంచ్ మహిపాల్ తదితరులు

**యాలాల నవంబరు 27,ప్రభాతవార్త :** తమ గ్రామానికి సామాజిక సేవలందిస్తున్న రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఆర్‌బిఎల్)పరిశ్రమపై లేని పోనిఆరోపణలు చేయడం మానుకోవాలని యాలాల మండలం జక్కేపల్లి గ్రామ ఉప సర్పంచు మహిపాల్ యాదవ్,టిఆర్ఎస్ నాయకులు గణేష్,యువకులురాజు, నాగరాజు, వెకటప్ప, మల్కప్పలు పేర్కొన్నారు.వ్యక్తిగత స్వార్థం కోసం పదిమందికి ఉపయోగపడే పరిశ్రమపై నీటి,వాయు కాలుష్యం అంటూ ఆరోపణలుచేస్తూ కంపె నీపై పిర్యాదులు చేయడం సబబుకాదని వారు హితువు పలికారు.ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ ఆర్‌బిఎల్‌పై బురద జల్లే కార్యక్రమాన్ని వారు తీవ్రంగా ఖండించారు.గ్రామాభివృద్ధిలో తనవంతు సహాయ సహాకారాలు అందిస్తున్న క్రమంలో వ్యక్తిగత స్వార్థం కోసం పనిగట్టుకొని పరిశ్రమ ప్రతిష్టను దిగజార్చడం హేయమైన చర్యగా వారు అభిర్ణించారు.ఇలాంటివి పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు.

## అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణంపై సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రయాదవ్

**కొడంగల్,నవంబర్ 27ప్రభాతవార్త** కొడంగల్ పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ దేవాలయ సమీపంలో అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి సంభందించి ఆదివారం స్దానిక రాఘవేంద్ర ఫంక్షనప్‌హాల్‌లో పట్టణవాసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్యులు రవీంద్రయాదవ్,మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డిల అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా నిర్మించనున్న ఆలయానికి సంభందించి ఏర్పాట్లపై చర్చించారు.అలాగే ఆలయ నిర్మాణానికి సంభందించి వ్యయంతో పాటు విరాళాల సేకరణ తదితర అంశాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు.డిసెంబర్ 8న ఆలయ నిర్మాణం భూమిపూజతో పాటు డిసెంబర్ 11న అయ్యప్పస్వామి మహపడిపూజ నిర్వహణకు సంభందించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆలయ నిర్మాణానికి భక్తులు స్వచ్చందంగా ముందుకు వచ్చి తమవంతు సహయ సహకారాలు అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు ఉమాపతిగౌడ్,శ్రీనివాస్‌గౌడ్,కానుకుర్తి నర్సి రెడ్డి, కట్కం శివకుమార్‌గుప్త,మధుసుదన్‌రావుయాదవ్,మురారి వశిష్ట,అచ్చుతారెడ్డి, అనంద్‌లాహోటీ, కిషన్ ధాగ,క్రిష్ణయాదవ్, కిట్టుస్వామి,నందారం రాజు,గోపాల్, రాకేష్,భాను,జగదీష్‌ధాగ,పూరి శేఖర్,బాలరంగాచారీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఆట వస్తువుల పంపిణీ

**యాచారం,నవంబర్ 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మొండిగౌరెల్లిలో ఆదివారం డిఆర్‌డివో, టాటా ఏరోస్పేస్, ఆర్‌సిఐ శాస్త్రవేత్తల బృందం స్వేరోస్ సర్కిల్‌ను సందర్శించి 40 మంది విద్యార్థులకు ఆట వస్తువులు, స్టేషనరీ, సుమారు రూ. 30 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలను, మ్యాట్లు అందజేశారు. అదే విధంగా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని విద్యార్థులతో ఆట పాట నిర్వహించి కార్యక్రమాన్ని మొ దలుపెట్టారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు రవీందర్, ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాల్సిన విద్య, వైద్యం అందించకుండా పనికిరాని ఉచిత పథకాలు అంటూ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. అలాగే స్టడీ సర్కిల్‌కు సహాయం చేసిన శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమాండర్స్, స్వేరోస్ నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా

## యాలాల మండలాభివృద్ధికి నిధులు

### -ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.50 లక్షలు

### -యాలాల ఎంపిపి బాలేశ్వర్ గుప్తా

**యాలాల నవంబరు 27,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హాయంలో తాండూరు నియోజక వర్గం అన్నిరంగాల అబివృద్ధిలో దూసుకుపోతోందని యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు.ఆదివారం ఎంపిపి యాలాల మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కృషితో తాండూరు అసెంబ్లీకి కనీవిని ఎరుగని రీతిలో ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడం జరిగిందని తెలిపారు. 8ఏండ్ల తెలంగాణ సర్కార్‌లో ఇంత మొత్తంలో యాలాల మండలానికి నిధులు విడుదల కావడం హర్షనీయమన్నారు.తాండూరు నియోజక వర్గ అభివృద్ధికి రూ.134.50 కోట్లు విడుదల కాగా అందులో యాలాల మండల అభివృద్ధికి రూ.19 కోట్లు విడుదల అయ్యాయని ఎంపిపి పేర్కొన్నారు.మండలంలోని 37 గ్రామ పంచాయతీల అభివృద్ధికి గాను ఒక్కో గ్రామానికి రూ.50 లక్షలు విడుదల చేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా యాలాల మండల కేంద్రానికి రూ.కోటి విడుదలైనట్లు బాలేశ్వర్ చెప్పుకొచ్చారు.ఈ నిధులతో గ్రామంలోని ప్రజా సమస్యలు, కనీస,మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందని ఎంపిపి వివరించారు. అంతే కాకుండా మండల పరిధిలో రూ.10 కోట్ల వ్యయంతో మార్కెట్ కమిటీ సముదాయం,రూ.2 కోట్ల నిధులతో బిసి భవన నిర్మాణం,రూ.1 కోటి నిధులతో బంజారా భవన్ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతోందని బాలేశ్వర్‌గుప్తా వెల్లడించారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధులతో యాలాల మండలం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మండల అభివృద్ధికి ఇంత భారీ మొత్తంలో నిధులు విడుదల చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి,అడిగిన వెంటనే నిధులు విడుదల చేసిన సిఎం కెసిఆర్‌కు ఎంపిపి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం

### అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ఖాజాపాష


అన్నదాన ప్రభు శ్యామల ఖాజాపాష దంపతులను సన్మానిస్తున్న ఆలయకమిటీ సభ్యులు

**నందిగామ నవంబర్27,ప్రభాతవార్త :** సర్వమతాల సారం ఒక్కటేనని భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిభింబిస్తూ మతసామరస్యాన్ని చాటుకున్నారు.ప్రముఖ సంఘసేవకులు శ్యామల ఖాజాపాష దంపతులు నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం వారు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సర్వమతాల సారం ఒక్కటెనని,సబ్‌మాలిక్ ఎక్ అన్నారు.అందరికి మంచి జరగాలని అయ్యప్పను వేడుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అన్నదాత ప్రభు ఖాజా పాష,శ్యామల దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు.ఈ వేడుకల్లో హారిజీవన్ స్వామి,సుదర్శన్ గౌడ్,మేక్కొండ కుమార్,శ్రీకాంత్ గౌడ్,చించోటి కృష్ణ,అరుణ్,రవి,మధురాపురం ఎంపిటిసి భార్గవ కుమార్ రెడ్డి,చందు,ప్రవీణ్ యాదవ్,అరుణ్, సందీప్, కరుణాకర్, మాధవరెడ్డి,సమీర్,బుచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న దృశ్యం

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

**శామీర్‌పేట, నవంబరు 27, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఎనమైన ముత్యాలు అనారోగ్యంతో ఉండటంతో వైద్య సేవల కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం (చెక్కు) ప్రభుత్వం నుంచి మంజూరు అయినట్లు లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు తెలిపారు. ఆదివారం మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో బాధితులు ఎనమైన ముత్యాలుకు ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం 47వేల రూపాయలు మంజూరు కావటంతో ఆ చెక్కును ఆ గ్రామ సర్పంచు అంజనేయులు అందజేశారు. ఆరోగ్యం కోసం ఆర్థిక సహాయం కొరకు ఎనమైన ముత్యాలు ధరఖాస్తు చేసుకోగా ఆర్థిక సహాయం మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పి.నాగరాజు, మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు చిత్తగౌడ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్, గ్రామ ఉపాధ్యక్షులు సింగం నరసింహరావు, వార్డు మెంబర్ వై.బాలేశ్, టిఆర్ఎస్ నాయకులు చినలచ్చ శ్రీనివాస్‌గౌడ్, సాయి శ్రీనివాస్‌చారి, పి.గణేశ్, నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నాం.


గోడ పత్రిక విడుదల చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 27,(ప్రభాతవార్త):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లెడు చౌదరిగూడ మండల కార్యదర్శి అంజనేయులు అన్నారు. ఆదివారం మండలంలోని తూంపల్లి గ్రామంలో జిల్లా మహాసభల గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మహసభలు కందుకూరు మండల పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం కార్మికుల, కూలీల సమస్యల సాధన కోసం పని చేస్తుందని ఆయన పెర్కొన్నారు. జిల్లా మహాసభలు ఈ నెల 29,30తేదిలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ మహాసభలకు మండలంలోని అన్ని గ్రామాల్లో గల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దామోదర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవీందర్, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కటుంబానికి చెక్కు అందజేత


చెక్కును అందజేస్తున్న ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి

**మేడ్చల్, నవంబర్ 27, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని లింగాపూర్ గ్రామ పంచాయతీ కార్మికుడు, పంచాయతీ అనుబంద గ్రామమైన బర్మాజిగూడకు చెందిన భిక్షపతి ఇటీవల కరంట్ షాక్‌తో మృతి చెందగా అతని కుటుంబానికి విద్యుత్ శాఖ నుంచి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరి చేసింది. ఆ సహాయ చెక్కును ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ సంజీవయ్య, పిఎసిఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, ఎంపిటిసి హేమలత, డబిల్‌పూర్ మాజి సర్పంచ్ రాజమల్లారెడ్డి, వార్డు సభ్యులు మల్లమ్మ, కృష్ణవేణి, భూలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు సత్తయ్య, చంద్రకళ, నాయకులు సంజీవయ్య, మల్లేష్ యాదవ్, వెంకటేష్, విగ్నేష్, సంజీవ, మల్లేష్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జర భద్రం.. పొంచి ఉన్న ప్రమాదం

### - కుంగిపోయిన మ్యాన్‌హోల్


షాబాద్ దర్గా రోడ్డులో కుంగిపోయిన మ్యాన్‌హోల్‌ను చూపుతున్న కాలనీవాసులు

**షాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త :** బండి నడుపుతున్నావా.... కాలినడకన వెళ్తున్నావా.... రాత్రయిందంటే చాలు జర చూసుకుని వెళ్లాల్సిందే.... కుంగిపోయిన మ్యాన్‌హోల్‌తో పొంచి ఉన్న ప్రమాదంతో భయపడక తప్పదు. షాబాద్ మండల కేంద్రంలో దర్గా రోడ్డులో నిత్యం చాలా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే పాదచారులు నిత్యం వస్తూపోతుంటారు. కొన్ని రోజలుగా మ్యాన్‌హోల్‌లు కుంగిపోయి ఉండటంతో ఇటీవలే ఇద్దరు ద్విచక్ర వాహనదారులు కిందపడి దెబ్బలు తాకిన సంఘటనలు ఉన్నాయి. రాత్రి సమయంలో కనపడక పాదచారులు సైతం కింద పడిన సంఘటనలు ఉన్నాయి. కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు దీన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైన అధికారులు మ్యాన్‌హోల్‌ను కొత్తగా వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం : కర్నాటి రమేష్‌గౌడ్

**యాచారం,నవంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశానుసారం మండల కమిటీ సూచన మేరకు మంథన్ గౌరెల్లి, నక్కర్త మేడిపల్లి, నందివనపర్తి, చింతపట్ల, కేస్లీతండా గ్రామాల్లో పార్టీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, సంక్షేమ పథకాలను సద్వినియోగం, ప్రజల్లో చైతన్యం, ప్రభుత్వ పథకాలపై ప్రజల ఆదరణ వంటి విషయాలపై సమా వేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలో ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండూరుకు నిధుల వరద..!

### అభివృద్ధి పనులకు రూ.134కోట్లు మంజూరు.. సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కృతజ్ఞతలు

**తాండూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంత అభివృద్ధికి నిధుల వరద కురుస్తుంది. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చోరవతో తాండూరు నియో జకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధు లు మంజురయ్యాయి. మొయినాబాద్ ఫాంహౌస్ స్టింగ్ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి ముఖ్య మంత్రి కేసిఆర్ అధిక ప్రాధా న్యత కల్పిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తాండూరు నియోజ కవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా రూ.134.50కోట్లు మంజూ రు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం తరువాత ఆ నలుగురు ఎమ్మె ల్యేలు ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం కేసీఆర్‌కు నివేధిక అందించిన విషయం తెలిసిందే. తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు నియోజకవర్గంలో రూ. 400కోట్లకు సం బంధించి అభివృద్ధి పనులకై నివేధిక అందజేశారు. తాజాగా సీఎం కేసీఆర్ సహాకారంతో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి జీఓ 369 ద్వార రూ.134 కోట్ల సీడీపీ నిధులు తీసుకురావడంపై తాండూరు ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రసంశల జల్లు కురిపిస్తున్నారు.

తాండూరు నియో జకవ ర్గంలోని బషీరాబాద్ మండల అభివృద్ధికి ఏకంగా రూ.3కోట్లు నిధులు కేటాయించారు. తాం డూరులో ఐటిఐ కళాశాల నిర్మాణానికి రూ. 3కోట్లు, తాండూరు మండల కేంద్రంతో పాటు కరణ్‌కోట్, నియోజకవర్గంలోని ఇతర 144గ్రామాలలో అభివృద్ధి పనులకు రూ. 78కోట్లు, బిసీ భవన్‌కు రూ.2కోట్లు, బంజారా భవ న్‌కు రూ.1కోటి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి రూ. 1.50కోట్లు నిధులు కేటాయించారు. అదేవిదంగా తాండూరు మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డుకు రూ.1కోటి చొప్పున 36 వార్డులకు రూ. 36కోట్లు, నూతన మార్కెట్ కమిటీ భవనానికి రూ. 10కోట్లు నిధులు కేటాయించారు. తాండూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే రోహి త్‌రెడ్డి పెద్ద ఎత్తున నిధులు సాధించడంపై పలువురు హర్షం చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం తాండూరు ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తు న్నారని, త్వరలో తాండూరు రూపురేఖలు మార్చబోతున్నారని అన్నారు. మ రోవైపు తాండూరు నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో రూ. 134.50కోట్ల నిధులు మంజూరు చేయ డంపై ఆదివారం ఎమ్మెల్యే రోహి త్‌రెడ్డి హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలి సి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.



ఎమ్మెల్యేతోకలిసి ఎంపి బిబిపాటిల్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

## అండర్‌పాస్ వంతెన నిర్మాణానికి వినతి

**సంగారెడ్డి, నవంబరు 27, ప్రభాతవార్త:** చౌటకూరు మండలం సుల్తాన్ పూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న 4 లైన్ల రోడ్డు నిర్మాణం పనుల్లో సుల్తాన్‌పూర్ వద్ద అండర్ పాస్ వంతెన నిర్మాణం పనులు చేపట్టాలని సుల్తాన్‌పూర్ వాసులు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌తో కలిసి జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్‌కు ఆదివారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌లు మాట్లాడుతూ సుల్తాన్‌పూర్ వద్ద జాతీయ రహదారి 161పై నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నారని, అయితే సుల్తాన్‌పూర్ వద్ద అండర్ పాస్ వంతెన నిర్మించకుండా పనులు చేపడుతున్నారని, దీంతో సుల్తాన్‌పూర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సుల్తాన్‌పూర్ వద్దకు చేరుకుని పట్టణ ప్రాంతాలకు ఆర్టీసి బస్సుల్లో వెళుతుంటారని, అండర్ పాస్ వెంతెన నిర్మించకపోతే ప్రయాణానికి ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఎంపి బిబి పాటిల్ స్పందించి సుల్తాన్‌పూర్ వద్ద అండర్ పాస్ వెంతెనను నిర్మించేలా చొరవ తీసుకోవాలని వారు వినతి చేశారు. కార్యక్రమంలో సుల్తాన్‌పూర్ ఎంపిటిసి సభ్యులు మాణిక్‌రెడ్డి, చిట్కుల్ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోర్పోల్ ఉప సర్పంచ్ ముకుందం, ఉప్పరిగూడెం సర్పంచ్ అల్వాల రుణుక నర్సింలు, సుల్తాన్‌పూర్ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్‌కు యాదవుల సన్మానం



మాజీ ఎమ్మెల్యే, చేనేత కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న యాదవులు

**కంది, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రతి పల్లె పట్టణాల తో సమానంగా అభివృద్ధి చెందుతున్నాయని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, చేనేత కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను చింత ప్రభాకర్ పరిశీలించారు. మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో యదవులు గొంగడి కప్పి తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందని, తన పెళ్లి సమయంలో తన అత్తామామలు తనను గొంగడి కప్పి సన్మానించారని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. భారత దేశంలోని పలు రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని గుర్తు చేశారు. ప్రతిగ్రామంలో డంపింగ్ యార్డు, స్మశాన వాటిక, ఇంటింటికి భగీరథ నీరు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, రోడ్ల పనులు పూర్తయినట్లు గుర్తు చేశారు. కార్యక్రమం లో గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, ఎంపిపి అధ్యక్షురాలు సరళ, ఇంద్రకరణ్ సర్పంచ్ వేణువర్ధన్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మదుసూదన్‌రెడ్డి, నాయకులు నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యే మాణిక్‌రావును సన్మానిస్తున్న విద్యార్థులు

**జహీరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని బిసి సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు క్రీడా, బెడ్డింగ్ సమాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందచేస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. తాను సైతం వసతి గృహంలో ఉండి విద్యను అందుకున్నానని, అప్పట్లో సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉండేవని గుర్తు చేసుకున్నారు. 10లో విద్యను అందుకుంటున్న విద్యార్థులు వంద శాతం మంది 10కి 10ఎస్‌జిపిఏ సాధించేలా విద్యను ఆర్జించాలని సూచించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రంగంపేట అధ్యక్షుడిగా పద్మ నాగరాజు



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్ 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన రంగంపేట పద్మాశాలి సంఘం అధ్యక్షులుగా పద్మ నాగరాజును లాంఛనంగా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా పద్మాశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు ఆధ్వర్యంలో ఈ ఎన్నికను నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా కంది లక్ష్మీనారాయణ, మచ్చ శ్రీనివాస్, బాయికాడి దుర్గేష్, ప్రధానకార్యదర్శిగా పద్మసుభాష్, సహాయ కార్యదర్శు లుగా గోవర్ధన్, జోగినాథం, కోశాధికారిగా అల్లి వీరేశం, ముఖ్య సలహా దారులుగా పాడెపు నారాయణ, రిటైర్డ్ టీచర్ గంగారం, బొద్దుల రమేష్, వెంకటనారాయణలను లాంఛనంగా ఎన్నుకున్నట్లు కొల్చారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వనమాల అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పద్మాశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, ప్రధాన కార్యదర్శి శివశంకర్‌లు మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఐకమత్యంతో ఉండి పదవుల్లో ఉన్న స్థానంలో నిలబడాలని వారు అన్నారు. ప్రభుత్వం పద్మశాలీలను విస్మ రిస్తుందని, కేవలం ఓటు బ్యాంకుగా గుర్తించి పద్మశాలీలకు అన్యాయం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తామందరం ఐకమ త్యమై గ్రామం, మండలం, జిల్లా వ్యాప్తంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నెట్టయ్య, చిన్నశంకరంపేట మండలం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తులసీదాస్, హరిదాసులను ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబానికి మహేష్‌గుప్త ఆర్థిక సహాయం

**శివ్వంపేట, నవంబర్27 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన నిరుపేద కుటుంబానికి శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త ఆదివారం ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం కల్పించారు. శివ్వంపేటలో నిరుపేద టైలర్ శంకరప్ప అనారోగ్యంతో బాధ పడుతున్నారు. విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త వారింటికి వెళ్లి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా నెలకు సరిపడు నిత్యావసర సరుకులను కుటుంబ సభ్యులకు అందజేశారు. అధైర్య పడవద్దని, అండగా మేముంటామని ధైర్యం కల్పించారు. ప్రభుత్వం నుండి వచ్చే పూర్తి సహకారాలు అందేవిధంగా తప్పకుండా కృషి చేస్తానన్నారు. మహేష్‌గుప్త వెంట ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మా వెంకటేష్, వార్డు సభ్యులు పోచాగౌడ్, ముద్దగల్ల జ్యోతి బాలేష్, నాయకులు దేవేందర్‌గౌడ్, ముద్దగల్ల రాజు, ఖదీర్, అశోక్ తదితరులు ఉన్నారు.

# ఆలయ భూములు కాపాడేందుకు కృషి : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, నవంబర్ 27 ప్రభాతవార్త:** పట్టణంలోని కాశీనాథుని ఆలయభూములు కాపా డేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీనాథుని మందిరం భూములు కొందరు కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడి ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్యా క్రాంతం కాకుండా భూములను కాపాడుతున్నామ న్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు నారాయణఖేడ్ లో విలువైన దేవాలయభూములను కబ్జాలకు పాల్ప డుతున్నారని అందుకు తాము ఊరుకోనేది లేదని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి హెచ్చరించారు. దేవా లయ భూములను ఆక్రమించుకునే వారిని ప్రజలు క్షమించరని చెప్పారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న స్థలాన్ని షెట్టర్లు నిర్మించి వ్యాపారాలు చేసుకునేం దుకు అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రుబినా బేగం నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, ఎంపీపీ తన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

యుడు రమేష్‌చౌహాన్, ఎఎంసీ వైస్‌ఛైర్మన్ విజయ్ బుజ్జీ, కౌన్సిలర్లు రామకృష్ణ, మజీద్, నాయకులు కొమ్ము శేఖర్, గోపాల్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బాదల్‌గామ్ నగేష్, రమేష్, సాయి సంగమశ్వర్, కో ఆప్షన్ మెంబర్ గోపాల్ , తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే...**

**నారాయణఖేడ్, నవంబర్ 27 ప్రభాతవార్త:** పట్టణంలోని కల్పన ఆంజనేయస్వామి ఆలయం లో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పూజలు నిర్వహిం చారు. ఆదివారం ఆలయంలో నిర్వహించిన హరి నామ సప్తాహ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భక్తులు ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎఎంసీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జీ, ఎంపీపీ తనయుడు రమేష్‌చౌహాన్, ఖేడ్ పట్టణ తెరాస పార్టీ అధ్యక్షులు బాదల్‌గామ్ నగేష్, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ కోసం ఎదురు చూస్తున్న రైతుల

## డాక్టర్ కోసం ఠాణా మెట్లెక్కిన రైతులు

-రైతుల సమస్యలు తీరేదెప్పుడో?

**న్యాల్‌కల్, నవంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పశువైద్యశాలతో రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతూ రైతులు హద్నూర్ పోలీసుఠాణా మెట్లెక్కినా సమస్య పరిష్కారం కావడం లేదు. ఇందుకు సంబంధించి రైతులు కథనం ప్రకారం... న్యాల్‌కల్‌లోని పశు వైద్యశాల డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అజింక్యా విధులకు నామమాత్రంగా హాజరవుతున్నారని న్యాల్‌కల్, అత్నూర్ గ్రామ రైతులు వద్ల ఈరణ్ణ, విజయ్, శివకుమార్, బిక్కుఅలీ, అశోక్, రాజు, శంకర్ తదితరులు ఆస్పత్రి తీరుపై ఎస్ఐకి లిఖిత పూర్వకంగా సమస్యను వెల్లవించారు. రైతుల కథనం ప్రకారం... ఆస్పత్రికి డాక్టర్ విధులకు రెగ్యులర్‌గా హాజరు కాకుండా సిబ్బందితో పశువు లకు వైద్యం అందిస్తున్నారని, పశువులకు సోకిన వ్యాధుల నివారణకు ఆస్పత్రిలో మందులు లేవని, బయటి నుంచి తెచ్చుకోవాలని సిబ్బంది పేర్కొంటున్నారని వాపోయారు. కర్నాటకలోని బీదర్ పట్టణానికివెళ్లి మందులు తెచ్చుకుంటున్నా సిబ్బంది చికిత్సలు అందించడం లేదని, బయటివారితో పశువులకు చికిత్సలు అందించుకోవాల్సిన దయనీ స్థితి దాపురించిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చిన మందులను సిబ్బంది ప్రయివేటుగా చికిత్సలు అందిస్తూ రైతులను అందిన కాడికి దోచుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి డాక్టర్ రెగ్యులర్‌గా విధులకు హాజరు అయ్యేలా చూడాలని రైతులు ఎస్ఐకి రైతులు లిఖిత పూర్వకంగా వినతి చేశారు.

## 30న రాంరెడ్డిబావిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**శివ్వంపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన రాంరెడ్డిబావి గ్రామంలో కలియుగ ప్రత్యక్ష దైవం హరిహరుల మద్దుల తనయుడు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను జరిపేందుకు గురుస్వామి సామల నవనీత అంజిరెడ్డి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 18వ మహా పడిపూజ కావడంతో సామల అంజిరెడ్డి గురుస్వామి అనేక ప్రాంతాల్లోని సన్నిధానం గురుస్వాముల ద్వారా ఆహ్వానాలు అందజేయడం జరిగింది. పెద్దఎత్తున జరిగే ఈ మహా పడిపూజ కార్యక్రమానికి ఆనంద రాజేశ్వర గురుస్వామి, రామ్మూర్తి గురుస్వామి, నాగభూషణం గురుస్వామి, నాగేందర్‌గౌడ్ గురుస్వాములతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ప్రతి సంవత్సరం విధంగానే రాంరెడ్డిబావి గ్రామంలో అంజిరెడ్డి గురుస్వామి పెద్దఎత్తున మహా పడిపూజ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అదేవిధంగా జంగిరెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో శబరీశ్వర భజన బృందం ఈ పూజా కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొని ఆకర్షణగా నిలిచే అవకాశం ఉంది. పెద్దఎత్తున భక్తులు పాల్గొని మహా పడిపూజను విజయవంతం చేయాలని అంజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుల నియామకం

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజక వర్గంలోని పలు మండలాలు, మున్సిపాలిటీకి ఎస్‌టీ సెల్ అధ్యక్షులను నియ మించారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ సమక్షంలో ఆదివారం జరిగిన సమావేశంలో మేడ్చ ల్ జిల్లా ఎస్‌టీ సెల్ అధ్యక్షులు తేజవత్ గణేశ్‌నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్‌ల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులకు నియా మకపత్రాలను అందజేశారు. ఘట్‌కేసర్ మండల ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా బానోత్ శ్రావణ్‌నాయక్, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులుగా వాంక్‌డోతతు లోకేశ్‌నా యక్, పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుగా మాలోతు సైదానాయక్, మూడుచింతలపల్లి మండల అధ్యక్షులుగా దారావత్ నరేశ్‌నాయక్‌లు నియమితులయ్యారు. ఎస్‌టీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కొత్త అధ్యక్షులు కృషి చేయాలని మహేశ్‌గౌడ్ సూచించారు. ఈసమావేశంలో మండల బీసీ అధ్యక్షులు మెట్టు రమేష్, శ్రీబాలాజీదేవస్థానం మాజీ డైరక్టర్ బొక్క ఆనంద్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు వేముల లక్ష్మయ్యగౌడ్, గుర్జకుంట నర్సింహ్మా, గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజు గౌడ్, నాయకులు కేశపావుల వినోద్‌కుమార్, గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతుల అందజేత

**మేడ్చల్, నవంబర్ 27. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో సర్పంచ్ బాబు యాదవ్ ఆధ్వర్యంలో పూడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించి, టోర్నీలో గెలుపొం దిన విజేతలకు సర్పంచ్ బహుమతులను ఆదివారం సాయంత్రం అందజేశాడు. గ్రామంలో నిర్వహిం చిన ఈ టోర్నమెంట్‌లో 7 జట్లు పాల్గొనగా అందులో విజేతగా పరమేష్ గౌడ్ జట్టు నిలువగా, రన్నర్‌గా శ్రీకాంత్ యాదవ్ జట్టు నిలిచింది. వీరికి టోర్నీ కప్‌తో పాటు విజేత జట్టుకు రూ 10 వేలు, రన్నర్ జట్టుకు రూ 5 వేల బహుమతిని సర్పంచ్ అందజేశాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెం కటేష్, వార్డు సభ్యులు శశికుమార్, శ్రీకాంత్, మాణిక్యం, నాయకులు దేవేందర్, బాబు, ఎల్లమేశ్వర్, మదుసూధన్, ఆర్గనైజర్లు పరమేష్ గౌడ్, భాస్కర్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ముఖ్య అతిథులు

## జిల్లాస్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్ట్

**నర్సాపూర్, నవంబర్ 27, ప్రభాతవార్త :** చెకుమకి సైన్స్ టాలెంట్ టెస్ట్ తో విద్యార్థులు సైన్స్ ధృక్పదాన్ని పెంపొందించుకోవాలని డాక్టర్ కె.వి. నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలోజిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కె.వి. నర్సింహారెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం హెడ్మాస్టర్ షఫియోద్దీన్, ఎంఇఒ బుచ్యానాయక్, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింహ్మారెడ్డి మాట్లా డుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి సైన్స్ ధృక్పధాన్ని ఈ చెకుమకి టాలెంట్ టెస్ట్ ద్వార పెంపొందించుకోవాలన్నారు. రిటైర్డ్ హెచ్ఎం షఫియోద్దీన్ మాట్లాడుతు సైన్స్‌తో సమాజం ఎంతో పురోగతి చెందు తుందన్నారు. ఎంఇఒ బుచ్యానాయక్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలను నమ్మవద్దని సూచించారు. జెవివి జిల్లా అధ్యక్షులు మోహన్‌రావు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వార మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సైన్స్ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం కామేశ్వర్‌రావుచే ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు.

**విజేతలకు బహుమతుల ప్రదానం**

నర్సాపూర్ బివిఆర్ఐటి కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో విజేతులుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల విభాగంలో ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి టిఎస్ ఎంఎస్ టేక్మాల్, ద్వితీయ బహుమతి టిఎస్ఎంఎస్ కోమటిపల్లి రామాయంపేట, తృతీయ బహుమతి జడ్‌పిహెచ్ఎస్ మక్కరాజపేటకు రాగా తెలుగు మీడియంలో ప్రథమంగా జడ్‌పిహెచ్ఎస్ ధనురా, ద్వితీయంగా జడ్‌పిహెచ్ఎస్ మంగళపర్తికి, తృతీయ బహుమతి జడ్‌పి హెచ్ఎస్ సర్దన గెలుచుకున్నారు. అదేవిదంగా ప్రైవేటు పాఠశాలల విభాగంలో ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి వివేకానంద విధ్యాలయం రామాయంపేటకు. ద్వితీయ బహుమతి విష్ణు హై స్కూల్ నర్సాపూర్, తృతీయ బహుమతి గీతా హై స్కూల్ తూప్రాన్ లుగెలుపొందడం జరిగింది. ఈకార్యక్రమంలోజెవివి ప్రతినిధులు బాబురావు, పందరి, శ్రీనివాస్, రమేశ్‌రాజు, చంద్రశేఖర్, కామేశ్వర్‌రావు, వెంకటరమణ, యోగి, శంకరాచారి, శంకర్, గణేశ్, అశోక్‌కుమార్, రమేశ్‌చౌదరి, నాలేడ్జ్ సెంటర్ ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

టిపిసిసి కార్యవర్గ సభ్యుడు శాబాద్ దర్శన్

**మొయినాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్య పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు శాబాద్ దర్శన్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలు, మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అందరు కలిసి నూతన కమిటీని నియమిం చారు, ఎన్కేపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజేష్‌ను ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యావర్గ సభ్యుడు శాబాద్ దర్శన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలన కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందన్నారు. దేశంలో బీజేపి కుల, మతాలను రెచ్చగొట్టి ప్రజల్లో చిచ్చుపెడుతుందని, నిత్యవసర ధరలను పెంచి, సామాన్య ప్రజలను పీడించి పన్నులు వసూలుచేస్తున్నారన్నారు, పేదల వద్ద పున్నులు వసులు చేసి దేశంలోని బడా.బడా. పారిశ్రా మికవేతలను టాక్సలను తీసివేసి, రుణమాఫీలను ఇస్తున్నారని ఆ భారం తిరిగి దేశంలోని సామాన్య ప్రజలపై పడుతుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి తెలంగాణ ప్రజలను దోపిడి చేస్తున్నారని టీఆర్ పార్టీకి ప్రజలు తప్పకుండా ఓటమి జవాబు చెప్తారన్నారు. దేశంలోని ప్రజలు కాం గ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని రాహూల్‌గాంధీ జోడో యాత్రతో గ్రామ గ్రామన కాంగ్రెస్ పార్టీ పటిష్టమౌతుందన్నారు. ఈ సంద ర్భంగా గ్రామ అధ్యక్షునిగా ఎన్నికైన రాజేష్‌ను అభినందించారు, టీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన సీనియర్ కార్యకర్త కుమ్మరి ముత్యాలు కాంగ్రెస్ పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘం చైర్మెన్ చెంద్రారెడ్డి, ఎన్కేపల్లి సర్పంచ్ చెందన, ఎంపీటీసి రవిందర్ రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి రవిందర్ రెడ్డి, గన్నేపాగ నర్సింగ్ రావు, మండల బీసిసెల్ అధ్యక్షులు గణేష్ గౌడ్, మాజి సర్పంచ్‌లు అమ్మర్‌నాథ్ రెడ్డి, రాములు, వాసుదేవ్, మాజి ఎంపీటీసీలు యాదయ్య, ఎన్ఎస్ యూఐ నియోజకవర్గ అద్యక్షులు మధు, మండల యువజన కాంగ్రె స్ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, బాకారం గ్రామ అధ్యక్షులు అనీల్ ముధిరాజ్, బండి శేఖర్ ముధిరాజ్, సురంగల్ నిర్దుల మహేందర్ రెడ్డి, నక్కలపల్లి అంజి, ఎన్కేపల్లి గ్రామ కమిటి వర్కింగ్ ప్రసిడెం ట్‌లుగా పద్మారావు,పి.మల్లేష్, శ్రావణ్ రెడ్డి, రామ్‌చెందర్, ఉపాధ్యా క్షులు చేవెళ్ల అనీల్, కుమ్మరి శ్రీకాంత్, జనరల్ సెక్రెటరిగా మల్లేష్, కుమ్మరి దేవేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరి చిట్టిబాబు, యుత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా శివకుమార్ ఏకగ్రీవంగా నియమించారు. మం డలంలోని వివిధగ్రామాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

**టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి**

**నారాయణఖేడ్, నవంబర్ 27 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం నారాయణఖేడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపా ధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే ప్రక టించి సీపీఎస్ విధానం రద్దుచేసి పెండింగ్‌లో ఉన్న డీఏలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి




మాట్లాడుతున్న రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి

డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉద్యోగులకు టైం స్కేల్, మంజూరుచేసి, గురుకుల, మోడల్ స్కూల్ ఉపా ధ్యాయుల సమస్యలను పరిష్కరించి ప్రతినెల మొదటి వారంలో వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ వేస్తామని చెప్పి నిరుద్యోగులకు ఆశ చూపించడమే తప్ప చేసిందేమి లేదఅన్నారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ వేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శి పడుపతి నరేష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిసింగ్, దేవదానం, ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, ఆడిటర్ నర్సింలు, ఉపాధ్యాయులు రవికుమార్, ఏసుదాస్, లక్ష్మయ్య, జ్యోతిలింగం, ఏశప్ప, నర్సయ్య, రాములు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసిన వెంకటేశ్వర శర్మ, శివకుమార్‌గౌడ్

## శక్తిపీఠం నిర్మాణంపై త్వరలో సిఎంను కలుస్తా

-నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**శివ్వంపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ భగళా ముఖి దేవాలయం (శక్తిపీఠం) నిర్మాణం తదితర విషయాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడానికి త్వరలో కలుస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. భగళాముఖి శక్తిపీఠం ఉపాసకులు వెంకటేశ్వర శర్మ, ట్రస్టు సభ్యులు, రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. శివకుమార్‌గౌడ్ తదితరులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తదుపరి దేవాలయం నిర్మాణ పనులకు కావాల్సిన నిధుల సేకరణ, శక్తిపీఠం భవిష్యత్తు కోసం వారి మధ్య చర్చించడం జరిగింది. భగళాముఖి దేవాలయం నిర్మాణానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తా నని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్పష్టం చేశారు. శివ్వంపేటలో ఈ దేవాలయం నిర్మాణం దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు వచ్చేలా ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా నిలుస్తుందని శక్తిపీఠం ఉపాసకులు వెంకటేశ్వర శర్మ తెలిపారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**సిర్గాపూర్, నవంబర్ 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికిచెందిన కీర్తిశేషులు కుమ్మరి కిష్టయ్య కుమార్తెలు కుమ్మరి సావిత్రి, కుమ్మరి శివానిలకు ఎన్‌టీడీఎటీఏ సాఫ్ట్‌వేర్ సంస్థ డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ గారిసహకారంతో నెలకు సరిపడే బియ్యం, మంచినూనె, మిర్చి, పల్లీలు, రవ్వ, తదితర నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కిషయ్య కుమార్తెలు సాఫ్ట్‌వేర్ సంస్థ డైరెక్టరు తిప్పరాజు ప్రసాద్‌లకు మాకు సహాయం చేయడంతో మీ రుణం ఎప్పుడు మరిచిపోలేమన్నారు.

## ఘనంగా మిర్జాపూర్ సర్పంచ్ వివాహం

**న్యాల్‌కల్, నవంబరు 27, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. మండ లంలోని ముంగి గ్రామ శివారులో గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డులోని ఎస్ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచ్ మల్లారెడ్డి వివాహం అంగరంగ వైభవంగా కొనసాగింది. వివాహ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు వై నరోత్తం, న్యాల కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, న్యాల్‌కల్ మాజీ సర్పంచ్ గిరీష్ రావుజ్యోషి, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, ఆయా పార్టీల నాయకులు మంగలి మహేశ్, యండి యుసుఫ్, కాంట్రాక్టర్ యుసూస్ ఖాన్, చెంగల్ జైపాల్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ



ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్, జెడ్పిటీసీ

**సంగారెడ్డి, నవంబర్ 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పురోగాభివృద్ధికై మన ఊరి-మన బడి చేపట్టింది. ఇదులో బాగంగా మునిపల్లి మండలం ఖమ్మంపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికై ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చొరవతో నిధులు మంజూరైనవి. ఖమ్మంపల్లి సర్పంచ్ ఎండి జస్మిన్, ఎంపిటీసీ తక్కడపల్లి శివలీలమల్లన్న తో కలిసి జెడ్పిటీసీ పైతర మీనాక్షిసాయికుమార్ ఆదివారం భూమిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, పాఠశాల అభివృద్ధికై మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా నిధులు మంజూరు చేసి, పాఠశాలలో మౌలికవసతులు కల్పించి అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుడుం శాంతమ్మ-సుభాష్ వార్డు మెంబర్‌లు కలాల్ అంజయ్య గౌడ్, చీలపల్లి ఎక్బాల్, నాయికోటి జగదీశ్వర్, బుర్రసురేష్, ఎస్ఎంసి చైర్మన్ నర్సింలు, అధ్యక్షుడు మాణయ్య, రైతు బంధు అధ్యక్షుడు యాదయ్య గౌడ్, మండల రైతు బంధు సభ్యులు గాండ్ల నరేష్, ఉమాకాంత్, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకు పోరాడతాం

**షాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త :** భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన ఆదివారానికి 120 రోజుకు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా చందన్‌వెల్లి భూనిర్వాసితులు మాట్లా డుతూ.... అక్రమార్కులకు వంతపాడుతున్న అధికారులు వెంటనే అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మా తాతల కాలం నుండి భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగి స్తున్న కుటుంబాలను భూములు తీసుకుని పరిహారం చెల్లించకుండా రోడ్డుపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమార్కులకు నష్టపరిహారం చెల్లించి, అర్హులైన రైతులను నట్టేట ముంచార న్నారు. తమకు పరిహారం అందే వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నా రు. ఈకార్యక్రమంలో చందన్‌వెల్లి భూనిర్వాసితులు ఉన్నారు.



వివరాలను సేకరిస్తున్న క్లూస్ టీం

## దుబ్బాక పట్టణంలో రెండు ఇళ్లల్లో చోరీ

**దుబ్బాక, నవంబర్ 27, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో శనివారం అర్ధరాత్రి దొంగలు 14 వార్డులో నివాసం ఉంటున్న ఎండి సహినాజ్ బేగం, దివ్య అనే ఇద్దరు మహిళలు నివాసం ఉంటున్న ఇండ్లలో ఎవరు లేని సమయంలో తళాలు పగలగొట్టి ఇండ్లలోకి చొరబడి, ఇంట్లోని వస్తువులను చిందర వందర చేశారు. బీరువాలను పగలగొట్టారు. ఒక్కో ఇంటిలో ఒక వెయి చొప్పున మొత్తం రెండువేల రూపాయలను దొంగిలించారు. ఈ సంద ర్భంగా ఇద్దరు మహిళలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేందర్ అన్నారు. దొంగతనం జరిగిన రెండు ఇండ్లలో క్లూస్ టీం ఆధారాలను సేకరించినట్లు తెలిపారు.

## ఆకారంలో పేకాటరాయుళ్ల అరెస్ట్

**దుబ్బాక, నవంబర్ 27, ప్రభాతవార్త:** మండలంలోని ఆకారం గ్రామంలో పేకాట ఆడుతున్న పదకొండు మంది పేకాటరాయుళ్ళను అరెస్టు చేసినట్లు దుబ్బాక ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఆదివారం ఆకారం గ్రామంలోని గ్రామ శివారులో పదకొండు మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో పదకొండు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.32,570 నగదుతో పాటుగా ఐదు ద్విచక్ర వాహనాలు, పది సెల్‌ఫోనులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.